RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 12 గురువారం సంపుటి : 28 సంచిక : 291




2లో

## వైఎస్ జగన్ ను కలిసిన జిల్లా వైసీపీ నాయకులు

# నిరుద్యోగ యువతకు చేతి వృత్తులే ఆసరా

- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్







అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్ 11): యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా, చేతి వృత్తులకు ప్రాధాన్యత ఇస్తే స్వయం ఉపాధి లభిస్తుంది అని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ స్పష్టం చేశారు. మండలం లోని కొలుకుల గ్రామంలో శ్రీ హరిహర సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం సామాజిక భవనానికి ఆయన శంకుస్థాపన నిర్వహించారు. కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ జాతీయ ప్రధాన కార్యదర్శి యక్కలి రాఘవులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, నిరుద్యోగులు, యువతి యువకులు, స్వయం సహాయక చేతివృత్తులు గలవారికి ఈ బిల్డింగ్ ఉపయోగపడుతుంది అని అన్నారు. మన గ్రామంలో ఉన్న యువతీ, యువకులు నిరుద్యోగులు అందరు కూడా ఈ సదావకాశాన్ని ఉపయోగించుకొని ఆర్థికంగా ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ సహకారంతో, సి యం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో గ్రామాలు, మండలాలు అభివృద్ధి వైపు పయనిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర 20 సూత్రాల చైర్మన్ లంక దినకర్ పాల్గొని గ్రామస్తులకు గ్రామాభివృద్ధి కి ఎలాంటి కార్యక్రమాలు చేయాలో నిర్దేశించారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎలక్షన్ బాబు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగండ్ల శ్రీనివాసరావు, రాష్ట్ర బిజెపి

2లో

## నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

- డ్వామా పిడి గంగవరపు జోసఫ్




2లో

## వైభవంగా గీతా జయంతి వేడుకలు





అగ్ని న్యూస్, మార్కాపురం (డిసెంబర్ 11):

గీతా జయంతి పునస్కరించుకోని బుధ వారం సాయంత్రం శ్రీ కృష్ణ భగవాన్ విగ్రహం తో మార్కాపురం పట్టణం టీ.టీ. డి.కళ్యాణ మండపం నుండి మేళతాళాలతో, భగవత్ గీత పారాయణం, కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలు తో పట్టణ మాడ వీధుల్లో ఉత్సవం నిర్వహించారు.తదుపరి టీ.టీ. డి.కళ్యాణ మండపం నందు సభా వేదికలో కల్లె వేణుగోపాల శర్మ ,గీతా సారాంశం పై ప్రసంగించారు. భగవత్ గీత భగవంతుని నోటి నుండి వచ్చిన ఉపదేశం అని, భగవత్ గీత సాక్షాత్తు శ్రీ కృష్ణ స్వరూపం అని,అందుకని భగవంతునికి జయంతి జరిపినట్లు భగవత్ గీత కు జయంతి జరుపుకొనుచున్నమని వివరించారు. భగవత్ గీత మత గ్రంథం కాదని, సృష్టి,మానవాళి పుట్టుక,జీవనం,మరణం,మోక్షం,మానవుని పరిపక్వత గురించి చెప్పు శాస్త్రం అని,చాలా దేశాలలో భగవత్ గీత పాఠ్యాంశంగా చేర్చారని,ప్రతి మనిషి తన జీవితం లో ఒకసారి అయిన భగవత్ గీత పారాయణం చేయాలని తెలిపారు.విశ్వ హిందూ పరిషత్ అంతర్జాతీయ సహా కార్యదర్శి యక్కలి రాఘవులు మాట్లాడుతూ జనవరి 5 వ తేదీన విజయవాడ లో జరుగు హిందూ శంఖారావం కు అందరు హాజరు కావాలని కోరారు. విశ్వ హిందూ

2లో

## వైఎస్ జగన్ ను కలిసిన జిల్లా వైసీపీ నాయకులు

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్, మార్కాపురం (డిసెంబర్ 11): తాడేపల్లిలో జరిగిన వైసీపీ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. మార్కాపురం నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి, గిద్దలూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు,కొనకనమిట్ల జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, ఎంపీపీ మోరబోయిన మురళి కృష్ణ, జిల్లా కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, ఉప సర్పంచ్ గాడి కోనేటి రెడ్డి లు జగన్ ని కలిసిన వారిలో ఉన్నారు. వీరితో పాటు పార్లమెంట్ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా జగన్ ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై వారు చర్చించారు.

## నిరుద్యోగ యువతకు చేతి వృత్తులే ఆసరా

మొదటి పేజి తరువాయి

నాయకులు ఏలూరి రామచంద్ర రెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఎనుముల నాగేశ్వరరావు, మార్కాపురం బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కృష్ణారావు, గిద్దలూరు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కూకట్ల నాగేశ్వరావు, జిల్లా ఉపాధ్యక్షులు గ్రంధే సత్యనారాయణ, ఎర్రగొండపాలెం మండల బిజెపి అధ్యక్షులు మాదాల సూర్యనారాయణ,దోర్నాల మండల అధ్యక్షుడు ఎస్ సర్వ రెడ్డి, పెద్దారవీడు మండలం అధ్యక్షులు బి కోటి రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి మల్లారెడ్డి, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జీవి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రు పిచ్చయ్య, ఎర్రగొండపాలెం నియోజకవర్గ కో కన్వీనర్ బందుల నర్సయ్య, సీనియర్ నాయకులు ఏ రామయ్య, బొంత బాదరయ్య గౌడ్, ప్రతాపరెడ్డి, నాగాచారి, అశోక్ కుమార్, పుల్లలచెరువు మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్లికార్జున్ లతో పాటు నాయకులు, కార్యకర్తలు, బిజెపి అభిమానులు పాల్గొన్నారు.

## నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 11): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను వ్యర్థం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని డ్వామా పిడి గంగవరపు జోసఫ్ సూచించారు. మండలం లోని రాయవరం గ్రామ పరిధిలో గల సియల్ ఆర్సీ కార్యాలయంలో బుధవారంఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో డ్వామా పిడి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి గంగవరపు జోసఫ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో 1 కిలోమీటర్ నుండి ఐదు కిలోమీటర్ విస్తీర్ణం లోపు గల చెరువులను అభివృద్ధి చేసేలా ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు.చెరువులలో నడక మార్గం ఏర్పాటు చేసి కట్టలను పటిష్టం చేయాలని తెలిపారు. జనవరి 14 వ తేదీ నాటికి ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ పరిధిలో ఒక నీటి కుంట ఏర్పాటు చేయాలని తెలిపారు. పశువుల పాకల నిర్మాణాలు ఈ నెల 30వ తేదీ లోగా పూర్తి చేయాలని తెలిపారు.నూతనంగా వచ్చిన ఆదేశాల ప్రకారం ఒక లక్ష రూపాయలు ఆడిట్ రికవరీ వచ్చిన వారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మస్టర్ లో హాజరు లో అవకతవకలకు పాల్పడి పసులు చేసిన కొలతలు ప్రకారం వేతనాల చెల్లింపులు జరపనట్లయితే వారిని విధుల నుండి శాశ్వతంగా తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపిడి నిర్మలాదేవి, డి ఓ టి నాగేశ్వరరావు, మార్కాపురం దోర్నాల ,దొనకొండ, పెద్దారవీడు పుల్లలచెరువు త్రిపురాంతకం, ఎర్రగొండపాలెం ఏపీవోలు, ఈసీలు, టి ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# వైభవంగా గీతా జయంతి వేడుకలు

మొదటి పేజి తరువాయి

పరిషత్ గౌరవ అధ్యక్షులు గోపాలుని హరి హర రావు సభకు అధ్యక్షత వహించారు. మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళీ కృష్ణ, టీడీపీ నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున్,జనసేన నాయకులు ఇమ్మడి కాశీనాద్, బీజేపీ నాయకులు పి. వి. కృష్ణా రావు ప్రసంగించారు. విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు ఇమ్మడి శెట్టి వీరా రావు, సనాతన హిందూ ధర్మం పరిషత్ కార్యదర్శి గుంటక సుబ్బా రెడ్డి,కోశాధికారి దేవిసెట్టీ శేఖర్,రత్నాకర్,ఇస్కాన్ కన్వీనర్ దశరథ రామీ రెడ్డి, మహిళా సభ్యులు గోళ్ళ అపర్ణ, వనజాక్షి,నారాయణం తులసి,పాదర్తి మల్లిక,దివ్య,భారతి,కొల్లి విజయ లక్ష్మి , పట్టణ హిందూ సంఘాల సభ్యులు 1000 మంది మహిళా భక్తులు పాల్గొన్నారు.ఆ తదుపరి మైలటూరి రవి శర్మ పూజలు నిర్వహించి భక్తులు చే సామూహిక హారతి నిర్వహించారు. పెద్దలకు సన్మానం జరిపి భక్తులందరికీ ప్రసాద వినియోగం జరిగినది.




## బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 11):

రాచర్ల మండలం, ఆకవీడు గ్రామంలో గోవిందాంబ సమేత శ్రీ విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బండ లాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి పూలమాల,శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి సత్య కుమార్ కు సమస్యలు వివరించిన బీజేపీ నాయకులు కృష్ణారావు




అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 11):

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని కొలుకుల గ్రామంలో జరిగిన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని మార్కాపురం నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పీవీ కృష్ణారావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ప్రధానంగా వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి త్వరితగతిన ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరారు.అలాగే ముంపు గ్రామాల రైతులకు ఆర్ ఆర్ ప్యాకేజీ నిధులను అందించాలని,రాయవరం సమీపంలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలకు కేంద్ర నిధులు విడుదల చేయించి, మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తయ్యే విధంగా చూడాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం రెవెన్యూ డివిజన్ ను జిల్లాగా ప్రకటిస్తానని హామీ ఇచ్చిన నేపథ్యంలో వెనకబడిన ప్రాంతమైన పశ్చిమ ప్రకాశాన్ని జిల్లాగా ప్రకటించి అభివృద్ధి చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు శిరసనగండ్ల శ్రీనివాసులు, మార్కాపురం పట్టణ బిజెపి నాయకులు ఆంజనేయులు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## 13 న జరిగే రైతు ధర్నాను జయప్రదం చేయండి

### - మాజీ ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,మార్కాపురం(డిసెంబర్ 11):అన్నదాతకు అండగా వైయస్సార్సీపి ఆధ్వర్యంలో అధ్యక్షులు వైయస్ జగన్మోహన్రెడ్డి పిలుపు మేరకు ఈనెల 13 న ఒంగోలులో నిర్వహించే ధర్నాకు మార్కాపురం నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో రైతులు హాజరై జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైయస్సార్సీపి ఇన్చార్జి అన్నా రాంబాబు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తక్షణవేం రైతుకు పెట్టుబడి సాయం కింద 20 వేల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. సూపర్ 6 హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. రైతులు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర ఇవ్వాలని, ఉత్పత్తుల కొనుగోళ్లలో దళారీ వ్యవస్థను తొలగించాలని డిమాండ్ చేశారు. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. వివిధ పంటల్లో తేమ లెక్కలతో ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టవద్దని అన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వంలో అమలుచేసే విధంగానే కూటమి ప్రభుత్వం రైతులకు ఆర్థిక భారం లేకుండా ఉచిత పంటల భీమాను పునరుద్ధరించి ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించాల్సిన మొత్తం భీమా నగదును రైతుల పక్షాన ప్రభుత్వమే చెల్లించి రైతులపై అధనపు భారం మోపే చర్యలను మానుకోవాలని కోరారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చేవిధంగా వైయస్సార్సీపి ఆధ్వర్యంలో ఒంగోలులో ఈనెల 13న జరిగే ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని రాంబాబు రైతులకు విజ్ఞప్తి చేశారు.

## బండారు వారి వివాహ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 11): శ్రీశైలం క్షేత్రంలోని వాసవీ సత్రం కళ్యాణ మండపంలో గిద్దలూరు పట్టణానికి చెందిన డాక్టర్ బండారు వెంకట రంగారావు కుమారుడు విరంచి,పావని లకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి విళక్కి ఉత్సవం



అగ్ని న్యూస్, గిద్దలూరు (డిసెంబర్ 11): మండల కేంద్రం రాచర్ల గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి విళక్కి కార్యక్రమం రాచర్ల గ్రామ వీధులలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కంభం కోలాట బృందం వారిచే నృత్య ప్రదర్శన చేశారు. విళక్కి అనంతరం స్వామి వారికి అయ్యప్ప దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో మెట్ల పూజ, అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవస్థాన కమిటీ సభ్యులు, మాలధారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాదయాత్రకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 11): 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే గాముత్తుముల అశోక్ రెడ్డి విజయంతో తమ మొక్కు తీర్చుకొనేందుకు శ్రీశైల పుణ్యక్షేత్రానికి ఆదివారం ముత్తుముల అభిమానులు పిడతల రవితేజ, దూదేకుల దస్తగిరి లు పాదయాత్ర చేపట్టారు. బుధవారం నాటికీ శ్రీశైల క్షేత్ర సమీపంలో నల్లమల అటవీ ప్రాంతానికి చేరుకున్నారు. వారి పాదయాత్రకు సంఘీభావం తెలియచేస్తూ గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, వారితో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాదయాత్ర చేపట్టిన రవి, దస్తగిరి లకు అభినందనలు తెలిపారు. వారితో పాటు టీడీపీ నాయకులు పాల్గొని సంఘీభావం తెలియచేశారు.




## మల్లన్నను దర్శించుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

(అగ్ని ప్రతినిధి, శ్రీశైలం) శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామి వారిని,భ్రమరాంబ మాత ను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి బుధవారం ఉదయం టీడీపీ శ్రేణులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందించారు. వీరికి దేవస్థానం పిఆర్ఓ శ్రీనివాస్ స్వాగత ఏర్పాట్లు చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులుగా వెంకట రమణ



అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 11)

బీసీ సంక్షేమ సంఘం గిద్దలూరు పట్టణ అధ్యక్షులుగా సుండి వెంకట రమణ నుని యమించినట్లు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్ట ర్ లాకా వెంగళరావు యాదవ్ ఆదేశాల మేరకు నియమించి, నియామక పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజక వర్గయూత్ అధ్యక్షులు బోధనబోయిన అరుణ్ కుమార్ యాదవ్,బీసీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలను అవమానించిన కేంద్రమంత్రి కుమార స్వామి

**- ఆప్ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్**



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (డిసెంబర్ 11): విభజన ఆంధ్ర ప్రదేశ్ హామీలలో భాగమై నిర్మాణం జరగాల్సిన కడప స్టీల్ ప్లాంట్ పై కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి మాట్లాడిన మాటలు అక్షేపనియమని దీనిని ఆంధ్రప్రదేశ్ ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ప్రకాశం జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్ పేర్కొన్నారు. కడప స్టీల్ ప్లాంట్ ప్రతిపాదన తమ వద్దనే లేదని అనడం రాష్ట్రాన్ని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలను అవమానించడమేనని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ విభజన చట్టం హామీలను ఒకసారి చూసుకోవాలని కేంద్రమంత్రికి హితవు పలికారు. కేంద్రమంత్రి ఈ విధంగా వ్యాఖ్యలు చేయడానికి నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు కారణం కాదా ..? అని ప్రశ్నించారు. విభజన హామీలలో భాగమైన కడప స్టీల్ ప్లాంట్, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, విభజన చట్టం హామీలు, ప్రత్యేక రైల్వే జోన్ వంటి కీలకమైన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కారణాలైన వాటిపై మూడుసార్లు అధికారంలో ఉన్న బిజెపి కుట్రలకు, విభజన ఆంధ్రప్రదేశ్ నుండి ఎన్నికవుతున్న, ఎంపీలు, రాష్ట్రాన్ని పాలిస్తున్న ప్రభుత్వాల ముఖ్యమంత్రులు ఎమ్మెల్యేల చేతగానితనానికి బలైనాయని చెప్పవచ్చునని ఆయన అన్నారు.

## జర్నలిస్టు ల సంక్షేమం కోసం ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి

**- జర్నలిస్టు లపై దాడులకు ఖండన**

**- అట్టహాసంగా ఎన్యూజే జాతీయ సమావేశాలు**






(అగ్ని ప్రతినిధి,విజయవాడ)

నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఎన్యూజే) జాతీయ సమావేశాలు బుధవారం విజయవాడ సమీపం లోని తాడేపల్లి లో గల విజయవాడ క్లబ్ నందు ప్రారంభం అయ్యాయి. జాతీయ అధ్యక్షులు రాజ్ బిహారీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 20 రాష్ట్రాల నుంచి 45 మంది ప్రతినిధులు హాజరయ్యారు. వీరితో పాటు అనుబంధ సంస్థ జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) రాష్ట్ర నాయకులు, జిల్లా ప్రధాన బాధ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశాలు పలు తీర్మానాలు ఆమోదించాయి. అక్రిడియేషన్లు,ఇండ్ల స్థలాలు, ఆరోగ్య భీమా తదితర అంశాలపై చర్చించి, తీర్మానాన్ని ఆమోదించారు. తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టు లపై దాడులు,అక్రమ కేసులపై సమావేశంలో చర్చించి, ప్రభుత్వం జర్నలిస్టు లకు రక్షణ కల్పించాలని కోరారు. సమావేశంలో జాతీయ కార్యదర్శి ప్రదీప్ తివారీ, కోశాధికారి అరవింద్ సింగ్, ఉపాధ్యక్షులు శివకుమార్, రాష్ట్ర జాప్ అధ్యక్షుడు పున్నం రాజుట్రస్ట్ ఛైర్మన్ సుభాష్ బాబు,కార్యదర్శి యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి శాలలో ఘనంగా గీతా జయంతి మహోత్సవం




అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 11):

ఇస్కాన్ మార్కాపురం వారి ఆధ్వర్యంలో బుధవారం గీతా జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తిరుపతి వారి ఆధ్వర్యంలో శ్రీమాన్ నిత్యముక్క ప్రభుదాసు వారి బృందం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమము భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి బోధించిన 70 శ్లోకాలు, 18 అధ్యాయాలు సంకీర్తన రూపంలో వచ్చిన భక్తుల అందరి చేత పారాయణం చేయించడం అయినది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన పిల్లలకి 108 భగవద్గీత పుస్తకంలో గీతా జయంతి సందర్భంగా వారికి ఉచితముగా వితరణ చేయడమైనది. ఈ కార్యక్రమంలో భగవద్గీత యొక్క విశిష్టత, ఆధ్యాత్మిక జ్ఞానము ఎలా పొందాలి అనేటు వంటి విషయాలను శ్రీమాన్ నిత్యముక్త ప్రభుదాసు ప్రవచనంలో వచ్చిన భక్తులందరికీ వివరించారు.తదనంతరం అందరికీ మోక్షద ఏకాదశి సందర్భంగా అందరికి ఏకాదశి ప్రసాదము వితరణ చేశారు. శ్రీకృష్ణ భగవానుడుఅర్జునుడికి స్వయంగా భగవద్గీతను బోధించిన, విశేషమైన రోజుగా ఈరోజు యొక్క విశేషము అని వివరించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# గృహాలకు మౌలిక వసతి సదుపాయాలు కల్పించాలి



## - 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ ను కోరిన బీజేపీ నాయకులు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 11):

రాష్ట్ర 20 సూత్రాల పథకాల అమలు చైర్మన్ లంక దినకర్ ను బుధవారం పలువురు బీజేపీ నాయకులు యర్రగొండపాలెం లో కలిశారు. 20 సూత్రాలలో ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణం ఉందని అందులో భాగంగా మార్కాపురంలో గత 15 సంవత్సరాలుగా మంజూరైన ఎనిమిది వేల గృహములు మౌలిక వసతులు లేక నిరుపయోగంగా ఉన్నాయని వాటికి పరిష్కారం చూపాలని ఎన్డీఏ రాష్ట్ర నాయకులు అందర్నీ కోరుతున్నట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో శిరసనగండ్ల శ్రీనివాసులు, పి వి కృష్ణా రావు, పలువురు బిజెపి నాయకులు ఉన్నారు.

# వే బ్రిడ్జిని ప్రారంభించిన టీడీపీ నాయకులు శాసనాల, వక్కలగడ్డ



అగ్ని న్యూస్,మార్కాపురం ( డిసెంబర్ 11):

పట్టణం లోని బైపాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మి చెన్నకేశవ వే బ్రిడ్జి ని టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీర బ్రహ్మం, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు లు బుదవారం ఉదయం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి బీసీ సెల్ సెక్రెటరీ కనిగిరి బాల వెంకటరమణ,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన అతిథులకు శ్రీ లక్ష్మి చెన్న కేశవ వే బ్రిడ్జి ఓనర్ ఆకుల ఆంజనేయులు స్వాగతం పలికారు.



## మీడియాపై దాడి చేయడం సిగ్గుచేటు

- బిజెపి పట్టణ అధ్యక్షుడు అప్పిశెట్టి



అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 11):

మీడియా పై మాజీ రాజ్యసభ సభ్యుడు సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడం సిగ్గుచేటని గిద్దలూరు బిజెపి పట్టణ అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ శంకర్ అన్నారు వార్త కవరేజ్ కొరకు వచ్చిన విలేకరుల పై దాడి చేయడం, దుర్భాషలాడడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పవిత్రమైన విద్యాసంస్థలను నడుపుతూ సొసైటీలో పెద్ద మనిషిగా చలామణి అవుతున్న మోహన్ బాబు చిన్న పిల్లాడిలా, సైకో లాగా విలేకరుల పై భౌతిక దాడులకు పాల్పడడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతూ ఆ సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న నాలుగో స్తంభం మీడియా పై మోహన్ బాబు దాడి ప్రజలపై దాడి అని అన్నారు. ఇలాంటి విధానాలు సరికాదని ఇప్పటికైనా మోహన్ బాబు మీడియా మిత్రులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. సొసైటీలోని ప్రతి ఒక్కరు ఇలాంటి దాడులను ఖండించాలని ఒక పత్రిక మిత్రులను కాకుండా ఏ ఒక్కరిపై కూడా ఇలాంటి దాడులు సమాజంలో మంచిది కాదని అన్నారు. దాడిని బిజెపి పార్టీ పూర్తిగా ఖండిస్తుందని ఆయన అన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాల పై ఉందని ఆయన తెలిపారు.

## తిప్పాయపాలెం, చింతకుంటలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్11):

మండలం లోని తిప్పాయపాలెం, చింతకుంట గ్రామాల లలో బుధవారం ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. తిప్పాయపాలెం గ్రామంలో మిరప, శనగ పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. మిరపలో లద్దెపురుగును గమనించి దాని నివారణకు ఒక ఎకరానికి ఇమామేక్టిన్ బెంజోయెట్ 100 గ్రాములు చొప్పున పిచికారీ చేయాలని తెలిపారు. అలానే తిప్పాయపాలెం గ్రామంలో గ్రామసభను ఏర్పాటు చేసి రబీ సీజన్ యందు పంటలు సాగుచేసిన రైతులు రైతు సేవాకేంద్రం లోని సిబ్బందిని సంప్రదించి ఈ- పంట నమోదు చేపించుకోవలని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా శనగ రూ.368, మిముములు రూ.103, మొక్కజొన్న రూ.105, ఎండు మిరప రూ.525, జొన్న రూ.60 లు ఎకరానికి రైతులు డిసెంబర్ 15 వ తారీకు లోపల వరి రూ.215, డిసెంబర్ 31 లోపల మీ సేవల ద్వారా గాని, సి.యస్.సి సెంటర్ల ద్వారా గాని బీమా చెల్లిచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పాయపాలెం, చింతకుంట గ్రామాల రైతు సేవాకేంద్రం సిబ్బంది శివ శంకర్ నాయక్, వెంకటేశ్వర్లు, ఆ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# బీసీల సమస్యలను పరిష్కరించాలి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం ( డిసెంబర్ 11):

నియోజకవర్గంలో బీసీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక సంఘ నాయకులు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కు వినతి పత్రం అందజేశారు.మండలంలోని కొలుకుల గ్రామంలో శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరైన మంత్రికి స్థానిక బీసీ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను మంత్రికి వివరించారు. స్వాతంత్రం సిద్ధించిన నాటి నుండి బీసీలు నేటికీ వెనుకబడి ఉన్నారని కృషి చేయాలని వారు తెలియజేశారు. నియోజకవర్గ కేంద్రంలో బీసీ సంక్షేమ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని అలాగే వైద్య ఆరోగ్య శాఖలోబీసీలకు అవకాశం కల్పించాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# వాసని విద్యానికేతన్ నందు గీతాజయంతి వేడుకలు




అగ్ని న్యూస్, మార్కాపురం (డిసెంబర్ 11):


స్థానిక వాసవి విద్యానికేతన్ నందు బుధవారం గీతాజయంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ప్రిన్సిపల్ డైరెక్టర్ కె. రంగయ్య, ఎఓ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోకాలు విద్యార్థుల చేత పలికించడం జరిగింది. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ ప్రపంచంలో ఏ పుస్తకానికీ లేని విధంగా భగవద్గీత గ్రంథానికి మాత్రమే జయంతి జరుపుకుంటారని, భగవద్గీత మనిషి మనుగడకు రాచబాట అని, సంస్కార వంతమైన జీవనం గడపడానికి భగవద్గీత చదవడం వలన అలవడుతుంది అని తెలియ చేశారు. రంజిత్ మాట్లాడుతూ భగవద్గీత శ్లోకాలు చదవడం వలన ఉచ్ఛారణ శక్తి, గ్రహణ శక్తి వంటివి పెరుగుతాయని, వైజ్ఞానికంగా ఆలోచించి ఆచరించాలని సూచించారు.

# అంగన్వాడి కార్యకర్త, ఆయా ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 11):

మార్కాపురం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్త, ఆయాల పోస్టులకుదరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందని గ్రేడ్ 1 సూపర్వైజర్ ఎం బుజ్జి తెలిపారు. మార్కాపురం ప్రాజెక్టు పరిధిలో 1కార్యకర్త,నాలుగు ఆయాలు ఖాళీగా ఉన్నాయని ఈనెల 11 నుండి 23వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు 21 సంవత్సరాలు నిండి, పదవ తరగతి పూర్తి చేసి ఉండాలని తెలిపారు.టీచర్ కు 11500, ఆయాకు 7,000 గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రీస్కూల్ ట్రైనింగ్ ఈసిఐ వర్కర్ గా అనుభవం ఉన్నవారికి ఐదు మార్కులు, భరత చనిపోయిన వారికి ఐదు మార్కులు, వితంతువు అయి ఉండి మైనర్ పిల్లలు ఉంటే ఐదు మార్కులు, అనాధ అయి ఉండి, ప్రభుత్వ గృహంలో ఆశ్రయం పొందిన వారికి పది మార్కులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన వారు ఈనెల 23వ తేదీలోపు దరఖాస్తులు అందజేయాలని తెలిపారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చంద్రశేఖర్



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్ 11):

హైదరాబాద్ లో,యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్మేనల్లుడి వివాహ వేడుకలో నియోజక వర్గానికి చెందిన పలువురు నాయకులు పాల్గొని వధూ వరులను ఆశీర్వదించారు. వారిలో పుల్లలచెరువు మండల సీనియర్ నాయకులు కోర్లకుంట్ల జానకి రఘు,సీనియర్ వైసీపీ నాయకులు కుందూరు ఉమామహేశ్వరరెడ్డి, పుల్లల చెరువు మండల యువ నాయకులు చాపలమడుగు సర్పంచ్ తమ్మినేని సత్య నారాయణ రెడ్డి,సత్తిరెడ్డి, నాయుడుపాలెం సర్పంచ్ ఆవుల కోటివీరారెడ్డి, మల్లాపాలెం ఎంపీటీసీ లింగంగుంట్ల రాములు లు ఉన్నారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన ఎర్రబాలెం విద్యార్థులు



అగ్ని న్యూస్, కంభం ( డిసెంబర్ 11):

మురళి రిసార్ట్స్ విజయవాడ లోని మురళి రిసార్ట్ లో కళా ఉత్సవ్ 2024 -25 రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రబాలెం విద్యార్థులు జానపద నృత్యం నందు అత్యుత్తమ ప్రతిభ కనపరచి ప్రథమ స్థానం పొంది జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందని ప్రధానోపాధ్యాయులు వై లక్ష్మయ్య తెలిపారు.దసరా సెలవులు, ఆదివారపు సెలవులలో సైతం పాఠశాలకు వచ్చి విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఇంతటి ఘన విజయానికి కారకులైన మ్యూజిక్ టీచర్ మత్తిపాటి ఖాసిం ని, ప్రధానోపాధ్యాయులు వై. లక్ష్మయ్య ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు పిక్కిలి పావని, పిక్కిలి లక్ష్మి, నల్లబోతుల మాధవి, ఈర్ల శివపార్వతి, నల్లబోతుల కామేశ్వరి లను, ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS

# సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



## సిరి క్షేత్రం

లో పెట్టుబడి తో..

## మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయండి



కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

మరింత సమాచారం కొరకు సంప్రదించండి

**+91 9111 822 822**

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)